# మనిషి

నంచం రామారావు

అతని పేరు రాజు.

పాతిక సంవత్సరాల వయసు.

అతనిపేరులో వున్న షోకు జీవితంలో లేదు. అదే పిటీ!

రాజు సైకిల్ షాపులో పనిచేస్తున్నాడు.

యజమాని నెలకు తొమ్మిదొందలు జీతం ఇస్తున్నాడు.

బందరులో 'నా' అనే వారెవరూ లేకపోయినా పల్లెలో మాత్రం తల్లి వుంది. తల్లిని తీసుకొచ్చి సుఖపెట్టాలని రాజు ఆశ. రాజు పదో తరగతి చదువుతుండగా తండ్రి పోయాడు. ఆర్థిక పరిస్థితుల వల్ల ఆ పైన చదువుకోలేక పోయాడు. తల్లి నాంచారమ్మ రుద్రవరంలో ఆ పనీ, ఈ పనీ చేసుకుంటూ బతుకుతోంది. బందరులో వుంటున్న రాజు వున్నంతలో తృప్తిగానే వున్నాడు.





## త్రివిక్రముడు

పదేళ్ల క్రితం విక్రమ్ అంటే ఎవరికీ తెలీదు. ఆమాటకు వస్తే క్రాంతికుమార్ తీసిన తొమ్మిదినెలలు సినిమా వచ్చినప్పుడు కూడా అతనికి స్టార్‌డం లేదు. సేతు (తెలుగు శేషు) సినిమా అతని జీవితం మార్చేసింది. తెల్లారేసరికల్లా తేనాం పేటంతా నువ్వు స్టార్ వంది. ఆ తరువాత వరుసగా దిల్, జెమిని, సామి, ధూల్, పితామగన్ సినిమాలు వచ్చాయి. అతని స్టార్‌హోదాను అంచెలంచెలుగా పెంచాయి. ఇవాళ అతను తమిళనాడులో సూపర్‌స్టార్. సెల్ఫ్‌మేడ్ స్టార్. గాడ్‌ఫాదర్లు లేకుండా అంచెలంచెలుగా విజయశిఖరాన్ని అధిరోహించిన త్రివిక్రముడు. పితామగన్ అతన్ని కమల్, మోహన్‌లాల్ సరసన నిలబెట్టింది. ఉత్తమనటునిగా జాతీయ అవార్డు కట్టపెట్టింది. పాపం హృతిక్ కొద్దిలో ఈ పురస్కారం కోల్పోయాడు.

రాజుకు పుస్తకాలు చదవడం చాలా ఇష్టం. సైకిల్ షాపులో ఎంత పనున్నా, అలసిపోయి గదికొచ్చినా పుస్తకాలు చదవందే నిద్రపోయే వాడు కాదు.

ఆరోజు ఆదివారం. రూములోనే వుండిపోయాడు. పదకొండు గంటలకే వంట చేసుకున్నాడు. ఒంటిగంటకు భోజనం చేసి మేగ్జయిన్ చదువుతూ నిద్ర పోయాడు. బాగా నిద్ర పట్టింది. మెలకువ వచ్చి లేచి వాచీ చూసుకున్నాడు. సాయంత్రం ఐదు దాటింది. గబగబా డ్రెసప్ అయి బందరు స్టేషన్ వేపు నడక సాగించాడు. రాజు సైకిల్ షాపులో పనిచేస్తున్నా, అతనికి సైకిలు లేదు! అతనికి మొదటి నుంచీ నడకంటే ఎంతో ఇష్టం.

బందరు రైల్వేస్టేషనంటే అతనికి చాలా ఇష్టం. ఆ ప్రాంతం ఎంతో నిశ్శబ్దంగా వుంటుంది. రాజు నెమ్మదిగా నడుస్తున్నాడు.

అతని ఆలోచనలు పరిపరి విధాలుగా వున్నాయి. త్వరలో తల్లిని బందరు తీసుకొచ్చెయ్యాలి. వీలుంటే ఈ సంవత్సరమే పెళ్లి చేసుకోవాలి. తల్లిబందరు రావడానికి ఇష్టపడ్డం లేదు. తను పుట్టి పెరిగి కాపురం చేసిన రుద్రవరంలోనే చనిపోవాలని కోరుకుంటుంది. ఎంత బతిమాలినా, ససేమిరా అంటుంది. ఐనా ఎలాగయినా ఒప్పించాలి.

''బాబూ! వేరు శనక్కాయలు కావాలా?''

తన ఆలోచనలకు అంతరాయం కలగ్గా రాజు తలెత్తి చూశాడు.

ఎదురుగా ఓ ముసలామె. నెత్తిన వేరు శనక్కాయల బుట్ట.

''రెండు రూపాయలకు కొనయ్యా!!''

ఆమె అలా అడగడంతో రాజు జాలి పడ్డాడు. తనకు వేరు శనక్కాయలు తినాలని లేక పోయినా కొనాలనుకున్నాడు. జేబులో ఐదు రూపాయలే వున్నాయి. రెండు రోజులు గడిస్తేగానీ జీతం రాదు. జీతం వచ్చేంత వరకు ఈ ఐదు రూపాయలతోనే గడపాలి. ఎదురుగా దీనంగా కొనమని ప్రాధేయ పడుతోంది ముసలామె.

''అవ్వా! నీకెవరూ లేరా?'' అన్నాడు.

''వున్నారయ్యా, ఇద్దరు కొడుకులు. పెళ్లి చేసుకుని వెళ్లి పోయారు. కూతురు కాపురానికి వెళ్లింది. ఎవరూ చూడరు. ఇదిగో ఈ కాయలు అమ్ముకుని బతుకుతున్నాను''

''రోజూ ఎంత అమ్ముతావు?''

''డెబ్బై, ఎనభై రూపాయలు. ఇయ్యాల వళ్లు బాగా లేక పొద్దుట్నించి లేవలా. ఇప్పుడే వత్తున్నా,బాబా! నువ్వు రెండు రూపాయలకు కొంటే ఆ రెండు రూపాయలతో పచ్చడి కొనుక్కుని అన్నం తింట.''

ఆమాట వినడంతోనే రాజు అదోలా ఐపోయాడు.

అవును! ఎవరూ కొనకపోతే ఆ ముసలామె మాత్రం ఎలా బతుకుతుంది?

మరో ఆలోచన లేకుండా రాజు జేబులోంచి రెండు రూపాయలు తీసి వేరు శనక్కాయలు కొన్నాడు. తన చేతిలో పల్లీలు పోస్తుంటే ఆ ముసలామె కళ్లలో కనిపించిన కృతజ్ఞతను చూసి రాజు చలించి పోయాడు,

అప్రయత్నంగా రాజు కళ్లలో నీళ్లు నిలిచాయి.

వెంటనే అతనికి తల్లి గుర్తుకొచ్చింది.

చిన్నప్పుడే తండ్రిపోయిన తనను 'తల్లే' అన్నీ చూసుకుని పెంచింది. తను పదో తరగతి చదువుకుంటూ వుండగా ఆమెకు జబ్బు చేసింది. తల్లి జబ్బు, ఆర్థిక పరిస్థితి వల్ల చదువు మధ్యలోనే ఆగిపోయింది. ఏదో సాధించి తల్లిని సుఖపెట్టాలన్న ధ్యేయంతో తను బందరు వచ్చాడు.

శీతాకాలం కావడం వల్ల ఆరుగంటలకే చీకటి పడింది. రాజు స్టేషన్ ప్లాట్‌ఫారం మీదకొచ్చి ఓ బెంచి మీద కూచున్నాడు. రైళ్లు వచ్చి వెడుతున్నప్పుడు మాత్రమే బందరు స్టేషన్ కాస్త సందడిగా వుంటుంది. మిగతా వేళల్లో ప్రశాంతంగా వుంటుంది. ఇక్కడో రైల్వేస్టేషన్ వున్నట్టు కూడా అనిపించదు!

ఇవాళ రాజు ఆలోచనలు పరిపరి విధాలుగా వున్నాయి. కులంతో సంబంధం లేకుండా నచ్చిన అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనుంది. చేతనైనంతగా నలుగురికీ సహాయ పడాలి. మానవజన్మకు సార్థకత కల్పించాలి.రాజు ఆలోచనల్లో వుండగానే చుట్టూ చీకట్లు ఆవరించాయి. అప్పుడే రైల్వే స్టేషన్‌లో లైట్లు వేశారు.

చలి గాలి మొదలయింది. టీ తాగాలనిపించింది. రాజు బయటికొచ్చాడు. స్టేషన్‌కెదురుగా వున్న పాకలో టీ,బిస్కెట్లు అమ్ముతారు. అక్కడ కొచ్చాడు. ఇద్దరు రిక్షావాళ్లు టీ తాగుతూ కనిపించారు. ఈ చలిలో టీ తాగితే బావుంటుందనుకున్నాడు మరోసారి. జేబులో చెయ్యిపెట్టి తడువుకున్నాడు. తనదగ్గర మూడు రూపాయలే వున్నాయన్న విషయం గుర్తురావడంతో టీ తాగాలనే కోరికను రాజు చంపుకున్నాడు. 'టీ తాగకపోతే ఫర్వాలేదులే' అని అనుకున్నాడు. ఆ హోటల్ దగ్గర నుండి రాజు కదిలి నెమ్మదిగా నడచుకుంటూ రూమ్‌కేసి వెళ్లాడు.

రాత్రి పదకొండు గంటలు దాటింది.

హౌసింగ్ బోర్డు కాలనీ నిశ్శబ్దంగా వుంది. ఆ కాలనీలోని ఒక గదిలో పడుకున్న రాజుకు నిద్ర రావడంలేదు. కిటికీలోంచి చలిగాలితో బాటు సన్నటి వెన్నెల గదిలోకి చొరబడ్డాయి. కళ్లు మూసుకున్నా ఏవేవో ఆలోచనలు ముసురుతున్నాయి. పక్కింట్లోంచి కుక్కొకటి ఒకటే అరుపులు. నిద్ర రావడం లేదు. ఆలోచనలు అంతం కావడంలేదు.

అందరూ బావుండాలని, సమాజం ఆరోగ్యం

గా వుండాలని, ఎందుకు ఆలోచించరు? కుతంత్రాలు మనిషికి అవసరమా? చేతనైతే సహాయం చెయ్? లేకపోతే వూరుకో. ఎవరికీ అపకారం మాత్రం చేయకు. ఈ సూత్రాల్ని పాటిస్తే ఎంత బావుంటుంది – ఆలోచిస్తూనే నిద్రలోకి జారి పోయాడు.

రాజు పొద్దుటే లేవలేక పోయాడు. తల, ఒళ్లు నొప్పులుగా వుండి జ్వరం వచ్చినట్టుగా వుంది. మంచం మీద నుంచి లేవబుద్ధి కాలేదు. కాసేపు కళ్లు మూసుకుని అలాగే పడుకున్నాడు.

టీ కాచుకుని తాగుదామనుకున్నాడు. ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాడు. స్నానం చేసి బయటికొచ్చాడు. చలి ఇంకా వదల్లేదు. మంచు కురుస్తూనే ఉంది. మంచు వల్ల ఇంకా తెల్లవారినట్టే అనిపించట్లేదు. హౌసింగ్‌బోర్డ్ కాలనీలో రోడ్డు పక్కన వున్న తాటాకు గుడిసెలో టీ తాగుదామనుకుని వెళ్లాడు. అప్పటికే నలుగురైదుగురు పేపరు చదువుతున్నారు. జేబులో వున్నవి మూడు రూపాయలు. టీ తాగితే ఇంకా రెండు రూపాయలుంటాయి. మధ్యాహ్నం రూమ్‌కొచ్చి వంట చేసుకుంటే సరిపోతుంది. 'ఈ రెండు రూపాయలూ ఖర్చుపెట్టకుండా వుండాలి' అని అనుకున్నాడు.

టీ తాగి నెమ్మదిగా నడవడం మొదలు పెట్టాడు. షాపుకొచ్చేసరికి తొమ్మిది దాటింది. షాపుయజమాని రాఘవరావు ఇంతకుముందే షాపు తెరచి పేపరు చదువుకుంటున్నాడు. రాజు యజమానికి విష్‌చేసి సామాను సర్దసాగాడు. రాజంటే రాఘవరావుకు ఎంతో అభిమానం. ఎంత పని చెప్పినా, ఏ పని చెప్పినా విసుక్కోకుండా ఎంత రాత్రయినా పనిచేస్తాడని అభిమానం. అప్పుడప్పుడూ రాజును సెకండ్‌షో సినిమాకూ, హోటల్‌కూ తీసుకెడుతూ వుంటాడు. ''సైకిల్ ఇస్తాను'' తీసుకోమని రాఘవరావు ఎన్నిసార్లు చెప్పినా రాజు వద్దనే చెప్పేవాడు. షాపు పనిమీద ఎక్కడికైనా వెడితే మాత్రం సైకిలే వాడేవాడు.

రాజుకు ఆకలేస్తోంది. ప్రతిరోజూ రూమ్‌లో ఏదో ఒకటి చేసుకుని తినివచ్చేవాడు. అటువంటిది ఈ రోజు ఒంట్లో బాగుండక ఏం చేసుకోలేదు. ఆకలి మాత్రం దంచుతోంది. యజమానిని అడిగి ఓ పది రూపాయలు తీసుకుందామనుకున్నాడు. బోణీకూడా కాందే డబ్బులు అడిగితే బావుండదని ఊరుకున్నాడు. పనిచేస్తూనే వున్నాడు. ఇంతలో రాఘవరావు రాజుని పిలిచి ఇరవై రూపాయల నోటు ఇచ్చి 'వెళ్లి భట్టు హోటల్లో రెండిడ్లీ తీసుకురా. నువ్వు కూడా చేసిరా' అన్నాడు. యజమాని మాటలు రాజుకు ప్రాణం పోసినట్లనిపించింది. ఇరవై రూపాయల నోటు తీసుకుని సైకిలేసుకుని భట్టు హోటల్‌కెళ్లాడు.

మధ్యాహ్నం పన్నెండు గంటలు దాటింది. ఈ రోజు ఒక్కసారిగా పది సైకిళ్ల ఆర్డర్ వచ్చింది, రెండు గంటలకల్లా బిగించి సైకిళ్లు డెలివరీ ఇవ్వమన్నారు. ఆ పనిలో ముగ్గురు వర్కర్లు కూడా బిజీగా వున్నారు. షాపుకొచ్చిన దగ్గరనుండీ రాజు నలతగా వుండటం, ముఖం వాడిపోయి వుండటం గమనించిన రాఘవరావు – ''రాజూ! నీకు ఒంట్లో బావున్నట్లులేదు. రూమ్‌కెళ్లి పడుకో. ఇదిగో ఈ యాభై రూపాయలూ వుంచు'' అంటూ రాజు చేతిలో డబ్బు పెట్టాడు.

రాజు వద్దనకుండా తీసుకుని – పనుంది గదండీ, షాపు కట్టేసిన తర్వాత వెడతానన్నాడు. ''అదేం కాదుగానీ, నువ్వెళ్లు. పనేం ఆగదు. మేం వున్నాం గదా చేసుకుంటాం'' అని రాఘవరావు చెప్పి బలవంతం చేసి పంపించేశాడు.

రాజు షాపులో నుంచి బయటికొచ్చాడు. శీతాకాలమైనా ఎండ చురుగ్గా వుంది. రేవతీ టాకీస్ దగ్గరకొచ్చి ఈడేపల్లి రోడ్డెక్కాడు. శక్తి గుడి దాటిన తర్వాత వెనుక నుంచి డప్పుల వాయిద్యం వినిపించగానే రాజు రోడ్డు పక్కగా నిలుచున్నాడు. 'పాపం ఎవరో చని పోయారు' అని అనుకున్నాడు. నలుగురు మనుషులు పాడె మోస్తున్నారు. పాడెకి ముందు పాతికేళ్ల కుర్రాడు కుండపట్టుకుని నడుస్తున్నాడు. జనం పెద్దగా లేరు. పదిమంది వుంటారు.

'ఎవరో అభాగ్యుడు ఈ లోకం నుంచి నిష్క్రమించాడు'

భగవాన్! నువ్వున్నావో లేదో తెలీదు. స్వర్గం, నరకం –

పూజ చేసుకున్నవారు స్వర్గానికి, పాపం చేసుకున్నవారు నరకానికంటారు. ఈ చనిపోయిన వ్యక్తి ఏం చేశాడో నాకు తెలీదు. నువ్వంటూ వుంటే ఈ వ్యక్తిని స్వర్గానికి తీసుకెళ్లు ప్రభూ!

రాజు కళ్లు మూసుకుని దేవుణ్ణి మొక్కుకున్నాడు. ఈ ప్రార్థన దేవుడు ఆలకించాడో లేదో తెలీదు గానీ, అతనికి శవం ఎక్కడ కనిపించినా కొన్ని క్షణాలు ఆగి ఇలా ప్రార్థన చేస్తూ దేవుడిని వేడుకోవడం అలవాటు. ఈ అలవాటు అతనికి చిన్నతనం నుంచీ అబ్బింది. ఎలా అలవడిందో తెలీదు గానీ బహుశా పుస్తకాలు చదవడం వల్ల అని రాజు నమ్మకం!

'ఈ జీవితమంతా మిథ్య. బతికున్నంతకాలం బతకడానికి పోరాటం. చనిపోయిన తర్వాత ఏం జరుగుతుందో తెలీదు. అయినా, మనిషికి డబ్బు మీద ఆరాటం!'' పరిపరివిధాల ఆలోచనలతో రాజు రూమ్‌కి చేరుకున్నాడు.

* * *

మునుపెన్నడూ లేనంతగా ఈ సంవత్సరం చలి చాలా విపరీతంగా వుంది. బందర్లో ఇంత చలి మేమెప్పుడూ ఎరగమని ఎనభై ఏళ్లు దాటిన మస్తాన్ అన్నాడు. ఉదయం పదిగంటల వరకూ విపరీతమైన మంచు. మధ్యాహ్నం ఎండ చురుగ్గా వుంటున్న చిరు చలిగాలి. సాయంత్రం ఆరు దాటితే చాలు. రక్తం గడ్డకట్టే చలి. కాళ్లు చేతులు వంకర్లు పోతున్నాయి. యువకులు కూడా స్వెట్టర్లు వేసుకునే తిరుగుతున్నారు. సాయంత్రాలు రోడ్డుమీద చలికి జనం అంతగా తిరగడంలేదు.

అదిగో అటువంటి సమయంలో రాజు సైకిల్ షాపులో వంచిన తల ఎత్తకుండా పని చేసుకుంటున్నాడు. యజమాని రాఘవరావు ''రాజూ వెళ్లి టీ తాగిరా'' అని చెప్పినా వినిపించుకోలేదు. రాత్రి పదకొండు గంటలు దాటిన తర్వాత చేస్తున్న పని పూర్తయింది. పదకొండున్నరకు షాపు కట్టేసి బయటికొచ్చాడు. బయటకు రావడంతోనే చలిగాలి చాచి లెంపకాయ కొట్టినట్టు రాజు ఉలిక్కి పడ్డాడు. గజగజా వణికి పోయాడు. అప్పటివరకూ పనిలో వున్నందు వల్ల చలి తెలీలేదు. ఇప్పుడు బయటికొచ్చిన తర్వాత చలి ఎంత తీవ్రంగా వుందో తెలిసింది!! శాలువా తీసి కప్పుకున్నాడు. అయినా తగ్గలేదు. అందరూ ఎవరి దారిన వారు వెళ్లిన

**సమీరా 'రెడీ'**

ప్రియాంకచోప్రా కూడా మెల్లిగా నిర్మాతలను ఏడిపించడం నేర్చుకుంది. రోజుకో తార పుట్టుకొస్తున్న ఈరోజుల్లో నిర్మాతను ఏడిపించి ఆ పిల్ల బావుకునేదేమిటో ఎవరికీ అర్థం కావడంలేదు. బేనామ్ సినిమాలో ఆమెది వ్యభిచారి వేషం. ముందు బ్రహ్మాండం అన్న ప్రియాంక ఆతరువాత ఏమనుకుందో ఏమో డేట్స్ ఇవ్వకుండా ఏడిపించడం ఆరంభించింది. విసుగెత్తిన నిర్మాత ఆమెను తీసేసి సమీరాను తీసుకున్నాడు. ఇప్పుడు ఐ.ఎం.పి.పి.ఎ.లో ప్రియాంక మీద ఫిర్యాదు చేసాడు. తన దగ్గర తీసుకున్న బయానా పదకొండు లక్షలు తిరిగి ఇప్పించవలసిందని.



తర్వాత రాజు నెమ్మదిగా రూమ్‌కేసి నడవసాగాడు.

విద్యుద్దీపాలు పట్టపగల్లా వున్నాయి. సిమెంట్ రోడ్లు షేవింగ్ చేసుకున్నట్లుగా నీట్‌గా వున్నాయి. ఎక్కడా జన సంచారం లేదు. ఏ ఇంటిలోనూ లైట్ వెలగడం లేదు. శీతాకాలం. పైగా విపరీతమైన చలిగాలులు. ఇళ్లలోని వారంతా త్వరగానే పడు కుంటున్నారు.

రాజు ఏవేవో ఆలోచిస్తూ నడుస్తున్నట్టున్నాడు. ఈడేపల్లి రోడ్డు ఎక్కాడు. ఈ రోడ్డుకో ప్రత్యేకత వుంది. ఎవరు చనిపోయినా శవాన్ని ఈ రోడ్డు మీదగానే తీసుకెడతారు. తానుంటున్న హౌసింగ్ బోర్డుకి శ్మశానం రెండు కిలోమీటర్ల లోపే వుంది!

ఎవరు ఎంత సంపాదించినా చివరకు కాటికి చేరవలసిందే! అంతసేపూ తెరమీద దెబ్బలాడిన కర్ణార్జునులు కాలపేటికలో కౌగలించుకొని పడు కున్నారు. నువ్వెంత? నేనెంత? చలం మాటలు గుర్తుకొచ్చాయి ఈ చీకటి రాత్రుల్లో!

హఠాత్తుగా కరెంటు పోయింది. అమావాస్య రాత్రులు కావడంతో రాత్రి కాటుకలా వుంది. రోడ్డు మీద కుక్కొకటి 'కుయ్యోమొర్రో'అంటూ ఏడు స్తోంది. చీకటిలో జడుసుకుందేమో! ఆ చీకటిలో చలి ఒక్కసారిగా విజృంభించి రాజు వంటి మీద వాలినట్లయింది. చలికి మరింతగా బిగుసుకు పోయాడు. శాలువా వున్నా లేనట్లుగానే వుంది. గజగజా వణకసాగాడు. ఈ మధ్య వారం రోజులపాటు లంఖణాలు చేయడంతో మరింత నీరసంగా వున్నాడు. ఆకలితో పేగులు మెలికలు తిరుగుతున్నాయి. అడుగు తడబడుతోంది. షాపు కట్టేసి వచ్చేప్పుడు బజార్లో ఏమైనా తింటే సరిపోయేది. ఏం తినక పోవడంతో నీరసంతో తూలిపోతున్నాడు.

రాజు నెమ్మదిగా నడుస్తున్నాడు. ఎక్కడా అలికిడిలేదు. నక్షత్రాలు వున్నా లేనట్లుగానే వున్నాయి. కాళ్లూ చేతులూ చలికి మొద్దుబారినట్ల య్యాయి. శాలువాను తలవరకూ కప్పుకున్నాడు. తనిప్పుడు దొంగలా వున్నాడు! ఈ ఆలోచన రావడంతో రాజు తనలో తనే నవ్వుకున్నాడు.

ఈ చీకటిలో, చలిలో ఒంటరిగా నడుస్తుంటే రాజుకెందుకో సంతోషంగా వుంది. తనకిష్టమైన పాటను ఈ నిశ్శబ్దంలో ఎలుగెత్తి పాడాలనిపిం చింది. ఏదో పిట్ట వికృతంగా అరుచుకుంటూ వెడుతోంది. ఎక్కడినుంచో దూరంగా కుక్కలు అరుచుకుంటున్నాయి. రోడ్డుపక్కనే కీచురాళ్లు 'గీ' పెడుతున్నాయి. మురుగు కాల్వలో నుంచి దుర్వాసన వస్తోంది.

రాజు నడుస్తున్నాడు. కాలికి ఏదో తగిలినట్లై ఉలిక్కి పడ్డాడు. ముందుకు తూలబోయి తమా యించుకున్నాడు. కరెంటు వస్తుందో రాదో తెలీదు. ఈ చీకటిలోనే తడుముకుంటూ రూమ్‌కెళ్లాలి. శక్తిగుడి దాటి ముందుకొచ్చేసరికి చర్చి ప్రేయర్ హాలు దగ్గర రోడ్డు పక్కన ఏవో మూలుగులు వినిపించి టక్కున ఆగిపోయాడు రాజు. కొన్ని క్షణాల్లో మళ్లీ మూలుగు వినిపించింది.

ఎవరో ముదుసలి రోడ్డుపక్కన చప్టా మీద పడుకుని చలికి విపరీతంగా వణుకుతోంది. కాళ్లు కడుపులో పెట్టుకుని చేతులు ముడుచుకుని మరీ పడుకుంది. కనిపించకుండా మంచు కురుస్తోంది. ఆ చీకటిలో ఏమీ కనిపించడంలేదు. ఆ మనిషి ఎవరైందీ చూడటం కోసం రాజు దగ్గరకెళ్లాడు. వంగి, కళ్లింతవి చేసుకుని మరీ చూశాడు. డెబ్బై ఏళ్లు పైబడి వుంటాయి ఆ ముసలామెకు. ఒక పక్కగా చేతికర్ర, అడుక్కోవడానికి గిన్నె. గిన్నెలో ఏం వుందోనని చూశాడు. ఖాళీగా వుంది.

ఆ స్థితిలో ఆ ముసలామెను అలా చూడ్డంతో రాజు మనసు బాధతో మూలిగింది. దీర్ఘంగా నిట్టూర్చాడు. ముసలామెను చేత్తో తట్టి'' అవ్వా లే'' అంటూ పట్టుకున్నాడు. నెమ్మదిగా ఆమెను లేవదీసి దగ్గర్లో వున్న రేకుల షెడ్డులోకి తీసుకెళ్లాడు. అలికిడవడంతో అక్కడ పడుకున్న రెండు కుక్కలూ ''భౌ'' మంటూ లేచి బయటికెళ్లాయి. ఆమెను ఒక మూలగా పడుకోబెట్టి ఏం చేద్దామా! అని ఆలోచనలో పడ్డాడు రాజు.

ఇంతలో కరెంటు వచ్చింది. సన్నటి వెలుతురు ఆ షెడ్డులో పడుతోంది. ముసలామె మాటా పలుకూ లేకుండా వణుకుతూనే వుంది. మాసిపోయి చినిగిన చీర ఆ ముసలామె చలిని ఆపలేకపోతోంది. చిక్కిపోయి ఎముకల గూడులా వున్న ఆమె ఈ చలికి తట్టుకోలేక ఏ క్షణంలోనైనా చనిపోతుందేమో నన్నట్లుగా వుంది. మళ్లీ కరెంటు పోయింది. చీకటి... చిక్కని చీకటి. వూచి వూచి చలిగాలి కొడుతోంది. పాపం ఈ ముసలామెకు ఎవరైనా వున్నారో లేదో?

హఠాత్తుగా రాజు తను కప్పుకున్న శాలువా తీసి ముసలామెకు పొందికగా కప్పాడు. ఆ చీకటిలోనే కొన్ని క్షణాలు ముసలామెను చూశాడు. చలికి తట్టుకున్నట్లుగా ఆ ముసలామె వణకడం లేదు. ఆమె నిద్రపోయిందని నిర్ధారించుకున్న తర్వాత రాజు ఆ షెడ్‌లోంచి రోడ్డుమీదకొచ్చి నడవ సాగాడు.

చలిగాలి ఏ మాత్రం తగ్గడం లేదు. చెట్ల మీద నుంచి వచ్చే గాలులు వింతగా శబ్దం చేస్తున్నాయి. ఆ శబ్దాలు మృత్యువుని పిలుస్తున్నట్లుగా వున్నాయి. ప్రాణాలు పోయేట్టుగా వున్న ఈ చలిలో రాజు నడుస్తున్నాడు. అయినా, ఆ చలిగాలులు రాజును ఏం చేయడం లేదు. అస్సలు చలేం అనిపించడం లేదు.

తాను ఓ పేదరాలిని చలికి చనిపోకుండా కాపాడాడు. తనకంతకంటే ఇంకేం కావాలి. ఈ తృప్తే తనకు చాలు. ఈ తృప్తి, సంతోషం ముందు ఈ చలిగాలులు తననేం చేయలేవు. వేసవిలో చల్లటిగాలి శరీరానికి తాకినట్లుగా వుంది చలిగాలి. రాజు తనకిష్టమైన పాట పాడుకుంటూ నడవ సాగాడు.

రాజు నడుస్తూనే వున్నాడు.

చలిగాలులు వీస్తూనే వున్నాయి.

వీధిలో దీపాలు వెలిగాయి.

అదిగో రూమ్ కనిపిస్తోంది.

....... ....... .........

రాజు గదిలో కొచ్చాడు.

ఆకలేస్తోంది. ఉప్మా చేసుకుని తిందామనుకు న్నాడు.

రాత్రి ఒంటిగంట దాటింది.

ఇప్పుడేం తింటాములే అనుకున్నాడు.

పొద్దుటి నుంచీ పని చేయడం వల్ల బాగా అలిసి పోయాడు.

నిద్ర ముంచుకొస్తోంది.

పాపం! ఆ ముసలామె ఎలా వుందో.


పొద్దుటే లేచి వెళ్లి చూడాలి.

వీలుంటే వృద్ధుల శరణాలయంలో చేర్పిం చాలి.

రాజు ఆలోచిస్తూ నిద్రలోకి జారుకున్నాడు.

తెల్లారి అతను లేవాలి!

## మలబద్ధకం బాధిస్తుంటే...



సాఫీగా విరేచనాలు గాక ఉదరకోశ వ్యాధులతో చాలా మంది అవస్థ పడుతుంటారు. వీరు ఈ కిందివిధంగా మందును తయారుచేసుకొని మాత్రలుగా గానీ, కషాయంలా గానీ తీసుకుంటే మలబద్ధకం నుంచి విముక్తి పొందవచ్చు.

* ప్రతి రోజూ బొప్పాయి పండును తినాలి.
* నిమ్మపండ్ల రసంలో జాజికాయ నూరి తాగితే సుఖవిరేచనమవుతుంది.
* మలబద్ధకం తీవ్రతను బట్టి సునాముఖి ఆకును నీటిలో వేసి బాగా మరిగించి ఆ కషా యాన్ని వడకట్టి తాగితే సుఖ విరేచనం అవు తుంది.
* ఆముదం మూడు తులాలు, దానికి రెండింతల పాలలో కలిపి తాగి ఆపైన వేడి పాలు తాగితే విరేచనమై కడుపు శుభ్రమౌ తుంది.
* పెద్దకరక్కాయ చూర్ణం, నల్ల ఉప్పు చూర్ణం కలిపి నిద్రపోయే ముందు వేడినీ టితో తీసుకుంటే మలబద్ధకమనేదే ఉండదు.
* కరక్కాయ, తాడికాయ, ఉసిరికాయ బెర డలు సమంగా కలిపి చూర్ణం చేసి ఉదయం, సాయంత్రం ఒక చెంచాడు పొడితో కషాయం చేసి తాగితే మలబద్ధకం పోతుంది.